# విశాల భారతి

తెలుగు దినపత్రిక

15-06-2026

www.vishalabharati.com
epaper.vishalabharati.com

సోమవారం, హైదరాబాద్ సంపుటి:4 సంచిక: 161


## 18.5 లక్షల మంది ఉసురు తీశారు



- సీబీఎస్ఈ విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరం
- గ్లోబరీనా పేరు మార్చుకుని 'కోఎంప్ట్'గా సీబీఎస్ఈ కాంట్రాక్టు
- నిబంధనలు సడలించి అనర్హులకే పనులు అప్పగించారు
- అక్రమాలు జరిగినా బాధ్యులపై చర్యలు లేవు
- గత పాలకుల సహకారంతోనే అక్రమాలు
- విద్యార్థుల భవిష్యత్తును ప్రభుత్వం పణంగా పెట్టింది
- బాధ్యులను అరెస్టు చేసి, సంస్థను బ్లాక్ లిస్టులో పెట్టాలి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

దేశంలో లక్షలాది మంది సీబీఎస్ఈ విద్యార్థుల భవిష్యత్తును అగమ్యగోచరంలోకి నెట్టిన ఆన్ లైన్ స్క్రీనింగ్ అండ్ మార్కింగ్ వివాదం దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టిస్తోంది. ఈ తరహా కీలక పరీక్షల మూల్యాంకన ప్రక్రియలో చోటుచేసుకున్న లోపాలు విద్యార్థుల మనోవేదనకు, తీవ్ర మానసిక ఒత్తిడికి కారణమవుతున్నాయి. అటు తల్లిదండ్రులు, ఇటు విద్యావేత్తలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు మిగతా 3లో..



## మూడు రోజులు భారీ వర్షాలు

- రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు వేగంగా విస్తరిస్తున్నాయి
- జూన్ 18, 19, 20 తేదీల్లో భారీ వర్ష సూచన ఉంది
- ఈదురు గాలులతో కూడిన వర్షా లు కురుస్తాయి
- వర్షా లతో ఎండలు తగ్గి, వాతావరణం చల్లబడనుంది
- ఖరీఫ్ పంటలకు ఈ వర్షా లు ఎంతో అనుకూలం
- భారీ వర్షా ల దృష్ట్యా ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

02


## మీనాక్షిని రేవంత్ వెన్నుపోటు పొడిచాడు

- రేవంత్ పాలన అట్టర్ ఫ్లాప్
- ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేయలేదు
- అవినీతి ప్రశ్నించిన వారిపై దాడులు
- హైడ్రా పేరుతో ఇళ్ల కూల్చివేత అమానుషం
- ఇచ్చిన హామీలను నిరూపించాలని సవాల్
- బీజేపీతో కలిసి రాష్ట్రాన్ని తాకట్టు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ రాజకీయ రణరంగంలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరుకుంది. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో జరిగిన ఖైరతాబాద్ నియోజకవర్గ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రేవంత్ సర్కారుపై తీవ్రస్థాయిలో విమర్శల దాడి చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పాలన ఒక అట్టర్ ఫ్లాప్ సినిమాగా మిగిలిపోయిందని ఆయన ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌ను వెన్నుపోటు పొడిచారనే సంచలన విషయాన్ని ఆయన బయటపెట్టారు. రేవంత్ అవినీతి చిట్టాను మీనాక్షి నటరాజన్ రాహుల్ గాంధీకి అందజేయడంతోనే రేవంత్ రెడ్డి కక్ష సాధింపు చర్యలకు దిగారని కేటీఆర్ ఆరోపించారు. ఆమెపై కల్పిత కేసులు బనాయించడంతో పాటు రాజ్యసభ సీటు దక్కకుండా అడ్డుకున్నారని, భారతీయ జనతా పార్టీ నేతలకు కీలక లీకులు ఇవ్వడంలో రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషించారని ఆయన విమర్శించారు. గడచిన ఆరు నెలల కాలంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏ ఒక్క హామీని అమలు చేయడంలోనూ సఫలం కాలేదని కేటీఆర్ దుయ్యబట్టారు. మిగతా 3లో..

# తెలంగాణలో రక్షణ లేదా?



- ప్రముఖుల కుటుంబీకులపై కేసులు నమోదు కావడంతో కలకలం
- రాష్ట్రంలో ప్రతిరోజూ 5, ఏటా 500కు పైగా కేసులు నమోదు
- గత ఏడాదితో పోలిస్తే కేసులు 27శాతం పెరిగాయి
- జాతీయ సగటు కంటే తెలంగాణలో కేసుల శాతం (19శాతం) ఎక్కువ
- కేసులు పోలీసులకు తెలియకుండానే సెటిల్ అవుతున్నాయి
- బెయిల్ రావడం అత్యంత కష్టం, చట్టం చాలా కఠినం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ సమాజంలో ఇటీవల వెలుగుచూసిన ఫోక్సో ఉదంతాలు వ్యవస్థలోని లొసుగులను, సామాజిక కుళ్ళిపోయిన వాస్తవాలను కళ్ళకు కట్టినట్టు చూపుతున్నాయి. కేంద్ర మంత్రి బండి సంజయ్ తనయుడిపై నమోదైన కేసు ఒక ఎత్తు అయితే, ఖమ్మం నగరానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు గౌస్ అరాచకాలు మరొక ఎత్తు. అధికారం, అహంకారం, రాజకీయ పలుకుబడి అడ్డుగా ఉంటాయనే భ్రమతో కొందరు వ్యక్తులు అమానవీయ చర్యలకు తెగబడుతున్నారు. ఖమ్మం ఘటనలో అపార్ట్‌మెంట్ బాలికపై దాడి చేసి, పైనుంచి పడవేసిన వైనం సభ్యసమాజం తలదించుకునేలా చేసింది. చట్టం కళ్ళు గప్పవచ్చని భావించిన నేరగాళ్లకు ఫోక్సో చట్టం గట్టి హెచ్చరికను జారీ చేస్తోంది. ఈ కఠిన చట్టం ముందు రాజకీయ నాయకులు, ధనవంతులు, సామాన్యులు అనే వివక్ష లేదని నిరూపితమవుతోంది. ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్న పరిణామాలు ఆందోళనకరంగా మారుతున్నాయి. కేవలం రాజకీయ నేతల వారసులకే పరిమితం కాకుండా, సమాజంలో వివిధ వర్గాలకు చెందిన వ్యక్తులు సైతం ఈ కేసుల్లో ఇరుక్కుంటున్నారు. ముఖ్యంగా రాజకీయ అండదండలు ఉన్నాయన్న ధీమాతో నేరాలు చేసే వారి సంఖ్య పెరగడం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతోంది. బాలికల రక్షణకు ఉద్దేశించిన ఫోక్సో చట్టం ఇప్పుడు కఠినమైన శిక్షల అమలులో కీలకంగా మారింది. కేసు తీవ్రతను బట్టి నిందితులకు బెయిల్ దక్కడం గగనంగా మారుతోంది. ఉగ్రవాదులను ఎలాగైతే అదుపులోకి తీసుకుంటారో, మిగతా 3లో..





## ఏఐ రేసులో మనదే ఆధిపత్యం

- ఫ్రాన్స్‌లో 'భారత్ ఇన్నోవేట్స్' ప్రారంభం
- ప్రపంచంలో మూడవ అతిపెద్ద స్టార్టప్ కేంద్రంగా భారత్
- మానవ సంక్షేమమే టెక్నాలజీ ప్రధాన ఉద్దేశ్యం
- గ్లోబల్ ఏఐ సమ్మిట్‌లో భారత్‌తో కలిసి పనిచేస్తాం
- 2026ను ఇరుదేశాల ఇన్నోవేషన్ ఏడాదిగా గుర్తింపు
- తదుపరి లక్ష్యంగా జీ7 సదస్సులో పాల్గొనేందుకు పయనం

02



## నన్ను తరిమికొట్టేటోడు ఉన్నాడా?

- మెట్రో నిధులపై తాను చెప్పేది తప్పని నిరూపిస్తే రాజీనామా చేస్తా
- ఆరు నెలల పాలనలోనే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉంది
- అభివృద్ధి వదిలేసి దూషణలకే రేవంత్ పరిమితం
- అవినీతి విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే
- వ్యక్తిగత దూషణలతో రేవంత్ తన గౌరవాన్ని తగ్గించుకుంటున్నారు
- వచ్చే ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయం

03

## రేవంత్ పాలన అంతం ఖాయం

- 'సర్' పేరుతో ఓటర్ల పేర్లు తొలగించే కుట్ర జరుగుతోంది
- రేవంత్ పాలనపై ప్రజలు విరక్తితో కేసీఆర్ రాకను కోరుకుంటున్నారు
- రేవంత్ నియంతలా వ్యవహరిస్తూ ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారు
- రాష్ట్రంలో బొగ్గు గనుల దోపిడీపై ప్రభుత్వం మౌనం వహిస్తోంది



03



## సింగరేణిపై డేగ కన్ను వేస్తే ఊరుకోం

- సింగరేణి తెలంగాణ ఆస్తి; ఎవరూ అన్యాయం చేయలేరు
- బీఆర్ఎస్, బీజేపీలు సంస్థను కేంద్రం పరం చేసే కుట్ర
- కార్మికుల ఆరోగ్యం, భద్రత, విద్యే ప్రభుత్వ లక్ష్యం
- నాణ్యమైన ఉత్పత్తితో సంస్థను బలోపేతం చేయాలి
- ఉత్పత్తి వ్యయం తగ్గించి లాభదాయకతను పెంచాలి
- సమష్టి కృషితో సింగరేణిని వందేళ్లు కాపాడుకుందాం

02



05

ఒక్క ఓటు కూడా పోకూడదు..
కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి

## 'నేను కూడా రోడ్డు మీదకు వస్తా'

- అధికారుల నిర్లక్ష్యంపై సీఎం తీవ్ర అసహనం
- వర్షం పడుతున్నప్పుడు అధికారులు రోడ్లపైనే ఉండాలి
- మున్సిపల్, పోలీస్, విద్యుత్ శాఖలు కలిసి పనిచేయాలి
- లోతట్టు ప్రాంతాల్లో అప్రమత్తత, పునరావాస కేంద్రాల ఏర్పాటు
- ట్రాఫిక్ సమస్యలకు గూగుల్ మ్యాప్స్ వంటివి వాడాలి
- బాధ్యతారహితంగా ఉండే అధికారులపై కఠిన చర్యలు తప్పవు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలో నైరుతి రుతుపవనాల రాకతో విస్తారంగా వర్షాలు కురుస్తున్న వేళ, విపత్తుల నిర్వహణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో అత్యవసర ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రకృతి వైపరీత్యాల సమయాల్లో అధికార యంత్రాంగం వ్యవహరిస్తున్న తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జూన్ 1వ తేదీన జరిగిన తొలి సమీక్షలో ముందస్తు సూచనలు జారీ చేసినప్పటికీ, జూన్ 9వ తేదీన కురిసిన వర్షాల సమయంలో మిగతా 2లో..



# 18.5 లక్షల మంది ఉసురు తీశారు

**మొదటిపేజీ తరువాయి**

చర్చనీయాంశంగా మారింది. సదరు ఏజెన్సీపై ఇప్పటిదాకా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం, కేవలం సీబీఎస్ఈ బోర్డు ఉన్నతాధికారులపై వేటు వేసి చేతులు దులుపుకోవడంపై విమర్శల జడివాన కురుస్తోంది. ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్యల ఘటనలో ఇప్పటికే ఆరోపణలు ఎదుర్కొంటున్న సంస్థకు మళ్ళీ ఈ బాధ్యతలు అప్పగించడం వెనుక ఉన్న మతలబు ఏమిటోనని మేధావులు ప్రశ్నిస్తున్నారు. హైదరాబాద్ మధురానగర్ కేంద్రంగా పని చేస్తున్న గ్లోబరీనా టెక్నాలజీస్, ఆ తర్వాత కో ఎంప్ట్ ఎడ్యుటెక్ గా పేరు మార్చుకుని దేశవ్యాప్త నెట్ వర్క్ విస్తరించింది. 2019లో తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు 9 లక్షల మంది విద్యార్థుల మూల్యాంకన కాంట్రాక్టును ఈ సంస్థకు కట్టబెట్టడం అప్పట్లో పెను దుమారం రేపింది. అప్పటి ప్రభుత్వ పెద్దల కనుసన్నల్లో జరిగిన ఈ ఒప్పందం వల్ల సాఫ్ట్ వేర్ లో తలెత్తిన సాంకేతిక లోపాలు వేలాది మంది ప్రతిభావంతులైన విద్యార్థులను ఫెయిల్ చేశాయి. ఫలితాల తారుమారు వల్ల మనస్థాపం చెందిన 29 మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడిన ఘటన దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. నాటి ప్రతిపక్ష నాయకుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వ్యవహారంపై పెద్ద ఎత్తున పోరాటం చేయడమే కాకుండా, సదరు సంస్థపై తీవ్రమైన ఆరోపణలు గుప్పించారు. అప్పట్లో ఆందోళనలు ఉధృతం కావడంతో కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ముగ్గురు సభ్యుల కమిటీ, మూల్యాంకనంలో మానవ తప్పిదాలు, సాఫ్ట్ వేర్ డిజైన్ లో లోపాలు ఉన్నాయని తేల్చి చెప్పింది. ఏదేమైనా ఆ నివేదిక తర్వాత ప్రభుత్వం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంలో విఫలమైంది. ఈ వివాదాల నుంచి గట్టెక్కే క్రమంలోనే సదరు సంస్థ గ్లోబరీనా టెక్నాలజీస్ తన అస్తిత్వాన్ని కో ఎంప్ట్ ఎడ్యుటెక్ గా మార్చుకుంది. పేరు మారింది తప్ప, సంస్థ వెనుక ఉన్న కీలక వ్యక్తులు మాత్రం అదే స్థాయిలో చక్రం తిప్పుతున్నారు. పాత సంస్థపై ఉన్న అపవాదుల నుంచి బయటపడటానికి తీసుకున్న ఈ జాగ్రత్త సీబీఎస్ఈ టెండర్ దక్కించుకోవడానికి మార్గం సుగమం చేసింది. సీబీఎస్ఈ బోర్డు ఈ ఏడాది 12వ తరగతి విద్యార్థుల కోసం తొలిసారిగా ప్రవేశపెట్టిన ఆన్ లైన్ స్క్రీనింగ్ అండ్ మార్కింగ్ విధానం అత్యంత పారదర్శకంగా ఉంటుందని ఊదరగొట్టింది. కానీ, వాస్తవంలో అంతా గోల్ మాల్ అయిపోయింది. 98 లక్షల జవాబు పత్రాల బుక్ లెట్ల స్కానింగ్ లో 68 వేల పేజీల నాణ్యత లోపించినట్లు బోర్డే అంగీకరించాల్సి వచ్చింది. టెండర్ నిబంధనలను సైతం తమకు అనుకూలంగా మార్చుకోవడంలో ఆ సంస్థ సఫలీకృతమైంది. గతంలో ఎఫ్ఐఆర్ నమోదైనా, బ్లాక్ లిస్టులో ఉన్నా పర్వాలేదనేలా నిబంధనలను సడలించడం చూస్తుంటే, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపిస్తోంది. ఈ టెండర్ ప్రక్రియలో ప్రముఖ ఐటీ దిగ్గజం టీసీఎస్ రూ.950 కోట్ల బిడ్ వేయగా, కో ఎంప్ట్ సంస్థ కేవలం రూ.385 కోట్లకే ఆ కాంట్రాక్టును దక్కించుకుంది. 18.50 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును రూ.600 కోట్ల వ్యత్యాసానికి తాకట్టు పెట్టడంపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. మధురానగర్ లోని కేవలం 40 మంది సిబ్బంది, నాలుగు కంప్యూటర్లు ఉన్న చిన్న ఆఫీసు నుంచి దేశవ్యాప్త పరీక్షల మూల్యాంకనాన్ని నిర్వహించడం ఎలా సాధ్యమని విద్యార్థి సంఘాలు నిలదీస్తున్నాయి. సంస్థ పేరు మారినా వీఎస్ఎన్ రాజు వంటి వ్యక్తుల ప్రమేయం అలాగే ఉండటం, ఢిల్లీ స్థాయిలో వీరి ప్రభావం ఎలా ఉందో వెల్లడిస్తోంది. నవీన్ మిట్టల్ తెలంగాణ ఇంటర్ బోర్డు కార్యదర్శిగా ఉన్న సమయంలో కూడా, గ్లోబరీనాకు బకాయిలు చెల్లించాలనే ప్రతిపాదన ఎజెండాలో ఉండటం వెనుక భారీ కుట్ర దాగి ఉందని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో వీఎస్ఎన్ రాజు పాత్ర ఎంత కీలకంగా ఉండేదో, ఇప్పుడు కేంద్ర స్థాయిలో ఆయన అడుగుజాడలు అంతకంటే ప్రమాదకరంగా మారాయని విశ్లేషకులు భావిస్తున్నారు. తప్పును ప్రశ్నించిన ఇంటర్ బోర్డు జేఏసీ ఛైర్మన్ పైనే పరువు నష్టం దావా వేసిన ఘనత ఆ సంస్థ సొంతం. ఈ అండదండలతోనే ఇప్పుడు కేంద్ర విద్యాశాఖ పెద్దలను సైతం తమ దారిలోకి తెచ్చుకున్నారనేది బహిరంగ రహస్యం. ఈ కుంభకోణంలో సీబీఎస్ఈ ఛైర్మన్, కార్యదర్శులపై చర్యలు తీసుకున్న కేంద్రం, అసలైన సూత్రధారి అయిన కో ఎంప్ట్ యజమానిని ఎందుకు వదిలేసిందో ఎవరికీ అర్థం కావడం లేదు. వీఎస్ఎన్ రాజుపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, పాస్ పోర్టు సీజ్ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సంస్థలో మాజీ ఐపీఎస్ నారాయణ డైరెక్టర్ గా ఉండటం, రాజకీయంగా పలుకుబడి కలిగిన వారు వెనకుండటం వల్లే చట్టం వీరికి అందని ద్రాక్షగా మారిందని ఆరోపణలు వస్తున్నాయి. గతంలోనే కఠిన చర్యలు తీసుకుని ఉంటే, ఈరోజు సీబీఎస్ఈ విద్యార్థులు ఈ దుస్థితిని ఎదుర్కోవాల్సిన అవసరం ఉండేది కాదని పలువురు ఆవేదన చెందుతున్నారు. ఈ ఘటనపై విద్యాశాఖ మంత్రి ఏర్పాటు చేసిన వన్ మెన్ కమిషన్, ఐఐటీ నిపుణుల పరిశీలన వంటివి తూతూమంత్రంగానే సాగుతున్నాయని భావిస్తున్నారు. ఒకవేళ ఇవే తప్పిదాలు ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో జరిగి ఉంటే, దాదాపు వెయ్యి మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకునేవారని ఒక విద్యావేత్త ఘాటుగా వ్యాఖ్యానించారు. అదృష్టవశాత్తూ సీబీఎస్ఈ విద్యార్థులు ధైర్యంగా పోరాడుతూ ఆధారాలతో బయటపెట్టడం వల్ల కుట్రలు వెలుగులోకి వచ్చాయి. లేదంటే లక్షలాది మంది విద్యార్థుల జీవితాలు చీకటిలో కలిసిపోయి, ఆత్మహత్యల పరంపర కొనసాగేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు మారినా విద్యా వ్యవస్థలో ఇలాంటి సంస్థల జోక్యం ఇంకా తగ్గకపోవడం దురదృష్టకరం. టెండర్ల పేరుతో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి సంస్థలను శాశ్వతంగా బ్లాక్ లిస్టులో చేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అక్రమాలకు పాల్పడిన వ్యక్తులను జైలుకు పంపకుండా, కేవలం అధికారులను బదిలీ చేయడం ద్వారా సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకదు. విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టిన సంస్థపై తక్షణమే సీబీఐ లేదా సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. తుది నిర్ణయం ఏది తీసుకున్నా, విద్యార్థుల మనోభావాలను గౌరవించేలా ఉండాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. భవిష్యత్తులో మళ్ళీ ఇలాంటి గ్లోబరీనా, కో ఎంప్ట్ వంటి సంస్థలు ఏ దేశంలోని పరీక్షల వ్యవస్థను కూడా నాశనం చేయకూడదని వారు ఆశిస్తున్నారు. విద్యార్థుల ఆత్మహత్యలే ప్రమాద హెచ్చరికగా భావించి, కేంద్రం తన మొండి వైఖరిని వీడాలి. వ్యవస్థలో లోపాలను సరిదిద్దే వరకు పోరాటం ఆపే ప్రసక్తే లేదని విద్యార్థి సంఘాలు హెచ్చరిస్తున్నాయి.




# మీనాక్షిని రేవంత్ వెన్నుపోటు పొడిచాడు

**మొదటిపేజీ తరువాయి**

గత పాలనలో బీఆర్ఎస్ కట్టించిన డబుల్ బెడ్రూమ్ ఇళ్లకు రంగులు మార్చి తమ పథకాలుగా చెప్పుకోవడం తప్ప కొత్తగా ఒక్క ఇటుక కూడా వేయలేదని ఆయన మండిపడ్డారు. నిరుద్యోగ యువతను నమ్మించి గొంతు కోశారని, మొదటి ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఎన్నికల ముందు గొప్పగా చెప్పిన హామీ ఏమైందని ఆయన నిలదీశారు. వాస్తవానికి ఇప్పటివరకు 4 వేల ఉద్యోగాలను కూడా భర్తీ చేయలేని దౌర్భాగ్య స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఆయన గణాంకాలతో సహా విమర్శించారు. ప్రతి నెలా 4 వేల రూపాయల చొప్పున నిరుద్యోగ భృతి అందిస్తామని ఊరించిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదని ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మహిళా సాధికారత పై రేవంత్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు కేవలం అబద్ధాల పునాదుల మీద సాగుతున్నాయని కేటీఆర్ స్పష్టం చేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తామని రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ఒక భ్రమ అని, ఒకవేళ ఆ హామీ నిజమైతే దానిని బహిరంగంగా నిరూపించాలని ఆయన సవాల్ విసిరారు. లేని పక్షంలో తాను తన రాజకీయ పదవికి రాజీనామా చేస్తానని కేటీఆర్ ప్రకటించారు. అడ్డగోలు హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి లబ్ధిదారుడికి 1 లక్ష 25 వేల రూపాయల మేర బాకీ పడిందని ఆయన గుర్తుచేశారు. ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురిచేసి పార్టీలో చేర్చుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థకు, ప్రజల తీర్పుకు చేస్తున్న అవమానమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలో హైడ్రా పేరుతో పేద ప్రజల కడుపు కొట్టే చర్యలకు రేవంత్ సర్కారు పాల్పడుతోందని కేటీఆర్ తీవ్రంగా హెచ్చరించారు. కనీసం ఒక్క కొత్త ఇంటిని నిర్మించలేని ప్రభుత్వం, దశాబ్దాల క్రితం కట్టుకున్న పేదల ఇళ్లను కూల్చివేయడం అత్యంత దుర్మార్గమైన చర్యని ఆయన అభివర్ణించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జీవో నంబర్ 50 ద్వారా పేదలకు ఇళ్ల పట్టాలను అందజేసి అండగా నిలిచారని, అటువంటి సంక్షేమ పథకాలను తుడిచిపెట్టాలని చూస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న అసమర్థ విధానాల వల్ల రాష్ట్రం మరో రెండున్నర ఏళ్ల పాటు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి రావడం దురదృష్టకరమని ఆయన ఆవేదన చెందారు. ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి వెళుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. త్వరలోనే రాష్ట్రంలో జరగబోయే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని కేటీఆర్ జోస్యం చెప్పారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ బీఆర్ఎస్‌ను తిరిగి అధికారంలోకి తీసుకువచ్చే బాధ్యత కార్యకర్తలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి అహంకారపూరిత పాలనను ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా దక్కవని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజా సమస్యలపై పోరాడే శక్తి కేవలం బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉందని, ప్రజలందరూ కాంగ్రెస్ చేస్తున్న మోసపూరిత పాలనను గుర్తించాలని ఆయన కోరారు. రాబోయే కాలంలో పార్టీని మరింత బలోపేతం చేసుకుంటూ, క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించాలని ఆయన సూచించారు. రాజకీయ కక్షల కోసం వ్యవస్థలను వాడుకుంటున్న రేవంత్ రెడ్డికి ప్రజలే సరైన తీర్పు ఇస్తారని కేటీఆర్ హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యమంత్రి పదవిని అడ్డం పెట్టుకుని ప్రత్యర్థులపై కేసులు పెట్టించడం, అవినీతికి పాల్పడటం మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ అభివృద్ధిని పక్కన పెట్టి, కేవలం కూల్చివేతలతో కాలక్షేపం చేస్తున్న రేవంత్ సర్కార్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని ఆయన అన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని, కాంగ్రెస్ ఎన్ని ప్రయత్నాలు చేసినా వాటిని చెరిపివేయడం సాధ్యం కాదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రజల ఆశీస్సులు బీఆర్ఎస్‌కే ఉన్నాయని, రాబోయే రోజుల్లో కేసీఆర్ నాయకత్వంలోనే రాష్ట్రం మళ్లీ ప్రగతి పథంలో పయనిస్తుందని ఆయన ధీమాగా చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగాల విషయంలో నిరుద్యోగులను కించపరిచే విధంగా రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్ ఉద్యోగాలు ఊడగొట్టారని ఆరోపించిన రేవంత్, మరి తాము అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులు గడిచినా ఎందుకు ఉద్యోగ కల్పన చేయలేదని ఆయన నిలదీశారు. మాట తప్పడం, మడమ తిప్పడం కాంగ్రెస్ పార్టీ నైజమని, ప్రజల జీవితాలతో చెలగాటం ఆడటం ఆపేయాలని ఆయన హెచ్చరించారు. నిరుద్యోగ భృతి, మహిళా హామీలు, రుణమాఫీ వంటి కీలక హామీలను గాలికొదిలేసి ప్రభుత్వం కాలయాపన చేస్తోందని, ప్రజల ఓర్పును పరీక్షించవద్దని ఆయన సూచించారు. కార్యకర్తలు అధైర్యపడకుండా రాబోయే ఎన్నికల కోసం ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని, గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని ఆయన కోరారు. హైడ్రా చట్టాల వెనుక రేవంత్ రెడ్డి మిత్రుల స్వార్థం దాగి ఉందని, పేదల ఇళ్లను కూల్చి ఆ భూములను ఆక్రమించుకోవాలనే కుట్ర ఇందులో కనిపిస్తోందని కేటీఆర్ ఆరోపణలు చేశారు. జీవో నంబర్ 50 ద్వారా లక్షలాది కుటుంబాలకు భరోసా కల్పించిన కేసీఆర్, నేడు పేదల పక్షాన నిలబడి పోరాడుతున్నారని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అక్రమ కూల్చివేతలను బీఆర్ఎస్ సహించే ప్రసక్తే లేదని, అన్యాయానికి గురవుతున్న ప్రతి ఒక్కరికీ పార్టీ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. నగరంలో పెరుగుతున్న ప్రజా అసహనం రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పతనానికి నాంది పలుకుతుందని ఆయన స్పష్టం చేశారు. అప్రజాస్వామిక పద్ధతుల్లో అధికారంలో కొనసాగుతున్న సర్కారును ప్రజలు త్వరలోనే గద్దె దించుతారన్న నమ్మకం తమకు ఉందని ఆయన చెప్పారు. కేంద్రంలో ఉన్న బీజేపీతో లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకుని రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని కేటీఆర్ విమర్శించారు. మీనాక్షి నటరాజన్ వంటి నేతలను పక్కకు తప్పించి, తన అవినీతికి ఆటంకం లేకుండా రేవంత్ రెడ్డి పావులు కదుపుతున్నారని ఆయన పేర్కొన్నారు. రాజకీయాల్లో విలువల కోసం పనిచేసే నేతలకు రేవంత్ రెడ్డి పాలనలో చోటు లేదని, కేవలం తన స్వార్థం కోసమే ఆయన రాష్ట్రాన్ని వాడుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. ప్రజలంతా ఈ పరిణామాలను గమనిస్తున్నారని, సరైన సమయం వచ్చినప్పుడు ఓటుతో సమాధానం చెబుతారని ఆయన హెచ్చరించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి వాస్తవాలను వివరించాలని, అబద్ధాల ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఆయన సూచించారు.




# నన్ను తరిమికొట్టేటోడు ఉన్నాడా?

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ రాజకీయ రణక్షేత్రంలో మాటల తూటాలు పేలుతున్నాయి. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. హైదరాబాద్‌లోని అంబర్‌పేట వేదికగా జరిగిన ఒక కార్యక్రమం సాక్షిగా ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. మెట్రో రైలు ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నిధుల వరద పారిస్తోందని, నిధులు ఇవ్వలేదని నిరూపిస్తే తాను పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి అసమర్థ పాలనను ఎండగడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేక చేతులెత్తేసిన మీరు రాజీనామా చేస్తారా అని ప్రశ్నించారు. ఈ సవాల్‌తో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. అధికార పగ్గాలు చేపట్టినప్పటి నుండి ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి, కేవలం విమర్శలకే పరిమితం కావడం రేవంత్ రెడ్డికి తగదని కిషన్ రెడ్డి హితవు పలికారు. గెలిచిన ఆరు నెలల కాలంలోనే ప్రజలు ప్రభుత్వంపై తీవ్ర అసహనంతో ఉన్నారని ఆయన విశ్లేషించారు. మెట్రో ప్రాజెక్టు లాంటి ప్రజా రవాణా వ్యవస్థల విషయంలో కూడా రాజకీయ రంగు పులమడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందని ధ్వజమెత్తారు. కేంద్రం నిధులు విడుదల చేయలేదని ఆరోపిస్తూ ప్రజలను పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, ఇది అత్యంత దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజానిజాలు ప్రజలకు తెలుసని, తప్పుడు ప్రచారాలు ఎక్కువ కాలం సాగవని హెచ్చరించారు. తమను తరిమికొడతామంటూ రేవంత్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలను కిషన్ రెడ్డి తీవ్రంగా పరిగణించారు. తాను బీఆర్ఎస్ పార్టీకి చెందిన కట్టుబానిసను కాదని, దేశభక్తిని నమ్ముకున్న బీజేపీ కార్యకర్తను అని స్పష్టం చేశారు. ఈ గడ్డ మీద తనను తరిమికొట్టే సత్తా ఉన్న నాయకుడు ఇంకా పుట్టలేదని ఆయన ఘాటుగా బదులిచ్చారు. రేవంత్ రెడ్డి తన స్థాయిని మరచి మాట్లాడుతున్నారని, పదవిలో ఉన్నామనే కనీస బాధ్యత కూడా లేదని విమర్శించారు. రాజకీయాల్లో విమర్శలు సహజమే అయినా, వ్యక్తిగత దూషణలకు దిగడం ద్వారా ఆయన తన స్థాయిని తగ్గించుకుంటున్నారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ సమాజం పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న నిర్లక్ష్యంపై ఆయన తీవ్ర ఆరోపణలు గుప్పించారు. రాష్ట్ర బిడ్డలను కాంగ్రెస్ అధిష్టానం ఎప్పటికప్పుడు వెన్నుపోటు పొడుస్తూనే ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ కనుసన్నల్లోనే రాష్ట్ర ప్రభుత్వం నడుస్తోందని, తెలంగాణలో ప్రతి నిర్ణయం ఢిల్లీ నుండి వస్తోందని ఆయన విశ్లేషించారు. రాజీనామాల గురించి మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ ముందుగా తమ అసమర్థతపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో వైఫల్యం చెందారన్న వాస్తవాన్ని అంగీకరించాలని సూచించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య ఉన్న రహస్య ఒప్పందాలను కిషన్ రెడ్డి బయటపెట్టారు. ఆ రెండు పార్టీలు వేర్వేరు కాదని, లోపాయికారీగా ఒకటేనని ఆయన తేల్చి చెప్పారు. అవినీతి విషయంలో రెండు పార్టీలు ఒకే నాణేనికి ఉన్న రెండు పార్శ్వాలని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో జరిగిన అక్రమాలను రేవంత్ రెడ్డి ఎందుకు విచారించడం లేదని ప్రశ్నించారు. ఫైల్స్ మీద ఫైల్స్ క్లియర్ చేస్తున్నట్లు కనిపిస్తున్నా, పాత నేరస్థులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్న వారితో చేతులు కలిపి రాష్ట్రాన్ని లూటీ చేసే ప్లాన్ సిద్ధం చేసుకున్నారని విమర్శించారు. రాజకీయాల్లో ఆట మొదలైందని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి మొదలు పెట్టిన ఈ ఆటను 2028లో బీజేపీ పూర్తి స్థాయిలో ముగిస్తుందని జోస్యం చెప్పారు. 2028 ఎన్నికల సమయానికి రాష్ట్రంలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, కాంగ్రెస్ అరాచక పాలనను అంతం చేయడానికి సిద్ధంగా ఉన్నారని వివరించారు. రేవంత్ రెడ్డి హడావుడి నిర్ణయాలు ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకుంటున్నాయని, ఇదే ఆయన పతనానికి బాటలు వేస్తుందని విశ్లేషించారు. అంబర్‌పేట అభివృద్ధి విషయంలో కూడా కిషన్ రెడ్డి తనదైన ముద్ర వేశారు. నియోజకవర్గ సమస్యల పరిష్కారంలో తాను ఎప్పుడూ ముందుంటానని, అందుకు కేంద్ర నిధుల సహకారం పూర్తిగా ఉందని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏ చిన్న పని చేసినా కేంద్ర నిధుల వాటాను మర్చిపోకూడదని హితవు పలికారు. ప్రధాని మోదీ నాయకత్వంలో అభివృద్ధి పథంలో పయనిస్తున్న దేశంలో, తెలంగాణ వెనుకబడిపోవడానికి కారణం ఇక్కడి ప్రభుత్వాల అసమర్థతేనని పేర్కొన్నారు. ప్రజాక్షేత్రంలో అబద్ధాలతో ఎక్కువ రోజులు నెట్టుకురావడం అసాధ్యమని హెచ్చరించారు. కేంద్ర మంత్రుల పట్ల రేవంత్ రెడ్డి ప్రదర్శిస్తున్న కక్షపూరిత ధోరణి ఆందోళన కలిగిస్తోందని కిషన్ రెడ్డి చెప్పారు. ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని, రాజకీయాల్లో కనీస గౌరవం ఉండాలని సూచించారు. తాము అభివృద్ధి కోసమే మాట్లాడుతున్నామని, కానీ రేవంత్ రెడ్డి మాత్రం రాజకీయ లబ్ధి కోసమే విమర్శిస్తున్నారని వివరించారు. రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, అప్పుడు తమ తప్పులను సరిదిద్దుకునే అవకాశం కూడా ఉండదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో సహకరించే విధానాన్ని అలవర్చుకోవాలని ఆయన కోరారు. రాహుల్ గాంధీ పర్యటనలు, రేవంత్ రెడ్డి హామీల వల్ల రాష్ట్రానికి ఒరిగింది ఏమీ లేదని కిషన్ రెడ్డి తేల్చి చెప్పారు. మాటల గారడీతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. 2028 లక్ష్యంగా బీజేపీ క్షేత్రస్థాయిలో బలోపేతం అవుతోందని, త్వరలోనే రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు మారుతాయని స్పష్టం చేశారు. ప్రజల నమ్మకాన్ని కాపాడటంలో కాంగ్రెస్ విఫలమైందని, ఇప్పుడు బీజేపీ మాత్రమే ప్రజలకు నమ్మకమైన ప్రత్యామ్నాయంగా కనిపిస్తోందని విశ్లేషించారు. కేంద్రం అండతో తెలంగాణను అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చారు.



# రేవంత్ పాలన అంతం ఖాయం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**


హనుమకొండ గడ్డపై బీఆర్ఎస్ శ్రేణులను ఉద్దేశించి మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు గర్జించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వ వైఫల్యాల పట్ల ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సిద్ధిపేట ఎమ్మెల్యేగా తనదైన శైలిలో ప్రజల్లోకి వెళ్తున్న ఆయన, కేంద్రంలోని మోదీ సర్కారు అనుసరిస్తున్న వ్యూహాలపై సంచలన ఆరోపణలు చేశారు. దేశ రాజధాని ఢిల్లీ కేంద్రంగా అధికార పక్షం 'సర్' పేరుతో ప్రతిపక్షాల ఓటర్లను తొలగించే కుట్రలు చేస్తోందని ఆయన ఆరోపణలు గుప్పించారు. గ్రేటర్ వరంగల్ ఎన్నికల ముంగిట ఈ 'సర్' అంశం అత్యంత కీలకంగా మారిందని, కార్యకర్తలు అప్రమత్తంగా ఉంటేనే ప్రత్యర్థుల ఎత్తుగడలను చిత్తు చేయగలమని ఆయన దిశానిర్దేశం చేశారు. ఓటర్ల జాబితా పరిశీలన విషయంలో తలెత్తే పరిణామాల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని, లేనిపక్షంలో ప్రజాస్వామ్యబద్ధమైన తీర్పును కూడా పక్కదారి పట్టించే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు విరక్తి చెందారని హరీశ్ రావు పేర్కొన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో కాంగ్రెస్ నిష్క్రమించాలని, కేసీఆర్ తిరిగి అధికార పీఠం ఎక్కాలని సామాన్యులు సైతం ఆకాంక్షిస్తున్నారని ఆయన విశ్లేషించారు. సమాజంలో మార్పు తీసుకురావడానికి కేసీఆర్ అవలంబించిన సంక్షేమ పథకాలు, ముఖ్యంగా కల్యాణలక్ష్మి పథకం ఎంతో ప్రభావం చూపాయని ఆయన గుర్తుచేశారు. ఈ పథకం కేవలం ఆర్థిక సాయంగానే కాకుండా, సామాజిక రుగ్మత అయిన బాల్య వివాహాలను సమూలంగా నిర్మూలించడంలో కీలక భూమిక పోషించిందని చెప్పారు. కేసీఆర్ దార్శనికతతో కూడిన పాలన వల్ల తెలంగాణ అన్ని రంగాల్లో పురోగమించిందని, నేటి పాలకులు ఆ ప్రగతిని మంటగలుపుతున్నారని ఆయన విమర్శించారు. గత రెండున్నరేళ్లుగా రేవంత్ రెడ్డి సర్కారు చేస్తున్న దుర్మార్గాలను ఎండగడుతూ తమ పోరాటం సాగిస్తున్నామని హరీశ్ రావు స్పష్టం చేశారు. అరాచకాలను అడ్డుకునే క్రమంలో పార్టీ కార్యకర్తలు చూపిస్తున్న తెగువ అభినందనీయమని ఆయన కొనియాడారు. కార్యకర్తల పిల్లల భవిష్యత్తు కోసం పార్టీ నేతలు చేపట్టిన విద్యా పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఆయనను ఆకట్టుకుంది. ప్రజా సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో పనిచేసే కార్యకర్తలే పార్టీకి అసలైన బలం అని, వారి అండదండలతోనే ప్రభుత్వం చేస్తున్న అక్రమాలపై సమరశంఖం పూరిస్తున్నామని ఆయన ప్రకటించారు. హైడ్రా వంటి సంస్థల పేరుతో చేస్తున్న అరాచకాలను బీఆర్ఎస్ సహించే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. చరిత్రను గుర్తుచేస్తూ హరీశ్ రావు ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. నియంతృత్వ పోకడలతో హిట్లర్ చేసిన అకృత్యాలకు జర్మనీ ప్రజలు నేటికీ క్షమాపణలు కోరుకుంటున్నారని, అదే తరహాలో రేవంత్ రెడ్డి చేసిన తప్పిదాలకు కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తులో ప్రజలకు క్షమాపణ చెప్పక తప్పదని ఆయన జోస్యం చెప్పారు. హైదరాబాద్‌లో ఒక నియంత ఉంటే, రాష్ట్రస్థాయిలో రేవంత్ రెడ్డి మరొక నియంతలా వ్యవహరిస్తున్నారని ఆయన ఘాటుగా విమర్శించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేయడం హేయమని, ఇటువంటి పోకడలు ప్రజాస్వామ్యానికి మాయని మచ్చని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణలో కోట్ల రూపాయల బొగ్గు స్కాం జరిగిందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. బొగ్గు గనుల వద్ద క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించేందుకు వెళ్లిన తనను అడ్డుకోవడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని హరీశ్ రావు ఆరోపించారు. బొగ్గు స్టాక్ నిల్వలపై స్పష్టత ఇవ్వాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను డిమాండ్ చేసినా, ఆయన నోరు మెదపడం లేదని మండిపడ్డారు. పారదర్శకత మచ్చుకైనా లేని పాలన నడుస్తోందని, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించడం పరిపాటిగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తనపైనే పది కేసులు నమోదు చేశారని, ఎన్ని కేసులు పెట్టినా భయపడే ప్రసక్తే లేదని ఆయన తెగేసి చెప్పారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వ తీరుపై కూడా హరీశ్ రావు అసహనం వ్యక్తం చేశారు. బొగ్గు గనుల శాఖ మంత్రికి ఫిర్యాదు చేసినా, ఎటువంటి విచారణ చేపట్టకుండా దొంగకు తాళాలు ఇచ్చిన చందంగా రేవంత్ రెడ్డికి లేఖ రాయడంపై ఆయన మండిపడ్డారు. కేంద్రం, రాష్ట్రం కుమ్మక్కై తెలంగాణ వనరులను దోచుకుంటున్నాయని ఆయన ధ్వజమెత్తారు. వడ్ల కొనుగోళ్లలో కూడా జాప్యం జరుగుతోందని, కొనుగోళ్లు ప్రారంభం కాకముందే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అబద్ధపు ప్రకటనలతో యాడ్స్ ఇచ్చి ప్రజలను మభ్యపెడుతున్నారని ఆయన విమర్శించారు. పాలనలో బాధ్యతారాహిత్యం పెరిగిపోయిందని, రైతుల సంక్షేమాన్ని గాలికి వదిలేశారని ఆయన ఆరోపించారు. రాజకీయంగా రేవంత్ రెడ్డి ఉనికిని కూడా హరీశ్ రావు సవాలు చేశారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరో యాభై ఏళ్ల వరకు కోలుకోదని, పార్టీ పునాదులు దెబ్బతిన్నాయని ఆయన విశ్లేషించారు. ప్రజల నమ్మకాన్ని కోల్పోయిన కాంగ్రెస్ తిరిగి పుంజుకోవడం అసాధ్యమని, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘనవిజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పోలీసులు అక్రమ కేసులు పెట్టి వేధించినా భయపడేది లేదని, కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదని ఆయన హెచ్చరించారు. అధికార పక్షం ఎంతటి అరాచకాలకు పాల్పడినా, ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారని ఆయన ఉద్ఘాటించారు. రాబోయే ఎన్నికల ఫలితాల గురించి హరీశ్ రావు కీలక జోస్యం చెప్పారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభంజనం ఖాయమని, 88 స్థానాల్లో విజయం సాధిస్తామని వివిధ సర్వేలు స్పష్టం చేస్తున్నాయని ఆయన తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి రావడం తథ్యమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యకర్తలు అధైర్యపడకుండా మరింత సమన్వయంతో పనిచేయాలని, ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని ఆయన పిలుపునిచ్చారు. అక్రమాలకు పాల్పడుతున్న శక్తులపై ప్రజాక్షేత్రంలోనే తీర్పు వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



# తెలంగాణలో రక్షణ లేదా?

**మొదటిపేజీ తరువాయి**

అదే తరహాలో ఫోక్సో కేసు నిందితులను పోలీసులు అత్యంత కఠినంగా విచారిస్తున్నారు. నేరగాళ్లు తాత్కాలిక సంతోషం కోసం జీవితాలను నాశనం చేసుకుంటున్న వైనం పట్ల మేధావులు ఆందోళన చెందుతున్నారు. గణాంకాలను విశ్లేషిస్తే తెలంగాణలో పరిస్థితులు ఎంత ప్రమాదకరంగా మారాయో స్పష్టమవుతోంది. రాష్ట్రంలో ప్రతిరోజు సగటున ఐదు ఫోక్సో కేసులు నమోదవుతున్నాయి. దేశవ్యాప్త రికార్డులను పరిశీలిస్తే కేరళ అగ్రస్థానంలో నిలవగా, తమిళనాడు, అస్సాం వరుసగా రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం నాలుగో స్థానంలో ఉంటూ అత్యంత ప్రమాదకరమైన మలుపులో ప్రయాణిస్తోంది. 2025లో మాత్రమే తెలంగాణలో 568 ఫోక్సో కేసులు నమోదయ్యాయి. 2024తో పోలిస్తే 2025లో ఏకంగా 27 శాతం మేర నేరాలు పెరగడం పోలీస్ యంత్రాంగాన్ని విస్మయానికి గురిచేస్తోంది. దేశవ్యాప్త సగటు కేసుల శాతం 9 గా ఉండగా, తెలంగాణలో అది 19 శాతంగా నమోదు కావడం గమనార్హం. అక్షరాస్యత అధికంగా ఉన్న రాష్ట్రాల్లోనే నేరాలు పెరగడం ఒక విచిత్రమైన సామాజిక వైరుధ్యంగా మారింది. విద్యావంతులైన సమాజంలో నైతిక విలువలు పడిపోవడం ఇందుకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. సాంకేతికత పెరిగిన కొద్దీ నేరగాళ్లు తమ పద్ధతులను మార్చుకుంటున్నారు. సోషల్ మీడియా వాడకం, పాశ్చాత్య సంస్కృతి ప్రభావం నేటి టీనేజ్ పిల్లలను తప్పుదోవ పట్టిస్తోంది. ఆకర్షణను ప్రేమగా భ్రమపడుతూ, పరిణతి లేని నిర్ణయాలతో జీవితాలను బలి చేసుకుంటున్నారు. ఇలాంటి సున్నితమైన విషయాల్లో చట్టం జోక్యం చేసుకున్నప్పుడు, ఆ ప్రభావం కుటుంబాల పైన, వ్యక్తిగత భవిష్యత్తు పైన తీవ్రంగా ఉంటోంది. కౌమార దశలో ఉండే పిల్లలకు సరైన మార్గదర్శకత్వం లేకపోవడం వల్లనే ఇటువంటి అఘాయిత్యాలు జరుగుతున్నాయని మనస్తత్వవేత్తలు విశ్లేషిస్తున్నారు. పోలీస్ స్టేషన్ల వరకు చేరకుండానే అనేక కేసులు సెటిల్మెంట్ల రూపంలో ముగిసిపోతున్నాయి. ఈ విషయాన్ని అంతర్గతంగా అధికారులే అంగీకరిస్తున్నారు. పరస్పర సమ్మతితో చేసిన పనులు కూడా ఫోక్సో చట్టం కింద నేరంగానే పరిగణించబడతాయి. ఒకసారి కేసు నమోదైతే దర్యాప్తు సంస్థలు వెనక్కి తగ్గే ప్రసక్తే ఉండదు. బాధితురాలు మైనర్ అని తెలిసినప్పుడు, అది ప్రేమ అయినా, ఆకర్షణ అయినా నేరం తీవ్రత ఏమాత్రం తగ్గదు. కఠినమైన చట్టాల ఉద్దేశ్యం నేరగాళ్లను భయపెట్టడమే అయినా, అవగాహన లోపంతో యువత నిప్పుతో చెలగాటం ఆడుతోంది. బెయిల్ దొరకడం కష్టమైన ఈ కేసుల్లో నిందితులు జైలు జీవితం గడపడం తప్పదు. ఫలితంగా వారి చదువు, కెరీర్, భవిష్యత్తు పూర్తిగా నాశనమవుతున్నాయి. సామాజిక రుగ్మతలను తొలగించేందుకు రాష్ట్ర పోలీస్ శాఖ రంగంలోకి దిగింది. యువతలో చైతన్యం తీసుకురావడానికి విద్యాసంస్థల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. బాలికల జోలికి వెళ్లడం వల్ల ఎదురయ్యే చట్టపరమైన ఇబ్బందులను, సమాజంలో వచ్చే అపఖ్యాతిని వివరిస్తున్నారు.



# నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు స్థలాల పరిశీలన

- ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు
- అనువైన స్థలాలపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులకు ఆదేశం



**విశాలభారతి పెద్దపల్లి:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జిల్లాలో నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటు కోసం ప్రతిపాదించిన స్థలాలను ప్రభుత్వ విప్,శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు,జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎలిగేడు మండలంలో ఏర్పాటు చేయనున్న నూతన పోలీస్ స్టేషన్‌కు ప్రతిపాదించిన స్థలాన్ని, పెద్దకల్వలలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేయనున్న నూతన పోలీస్ స్టేషన్ స్థలాన్ని, పెద్దపల్లిలోని వ్యవసాయ మార్కెట్ లో మహిళా పోలీస్ స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేయనున్న నూతన పోలీస్ స్టేషన్ స్థలాన్ని, అలాగే పెద్దపల్లి మండలంలోని బంధంపల్లి గ్రామంలో ఏర్పాటు చేయనున్న రూరల్ పోలీస్ స్టేషన్ స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, ప్రజలకు మరింత మెరుగైన భద్రతా సేవలు అందించేందుకు నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటు అవసరమని తెలిపారు.పోలీస్ స్టేషన్ల నిర్మాణానికి సంబంధించి అనువైన స్థలాల ఎంపికపై సమగ్ర నివేదికను సోమవారం సాయంత్రంలోపు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటు ద్వారా ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువవుతాయని, శాంతిభద్రతల పరిరక్షణలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాశ్ రావు,పెద్దపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి బి. గంగయ్య,పోలీస్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయంలో భక్తి జ్వాలలు

- ఘనంగా పుస్తకావిష్కరణ



**రాజేంద్రనగర్, విశాలభారతి:** కిస్మత్‌పూర్ హనుమాన్ దేవాలయంలో ఆదివారం భక్తి, సాహిత్య సౌరభంతో "మన్నె శ్రీ భజన కీర్తనలు – II" పుస్తకావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. నంది పురస్కార గ్రహీత, ప్రముఖ రచయిత శ్రీ మన్నె మహాత్మరావు (మన్నెశ్రీ) రచించిన ఈ గ్రంథం ఆధ్యాత్మిక వాతావరణంలో ఆవిష్కరించబడింది. కార్యక్రమం ప్రారంభంలో నిర్వహించిన భజన కార్యక్రమంలో భక్తులు భారీగా పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవించారు. అనంతరం జరిగిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో సాహిత్యాభిమానులు, ప్రముఖులు, మన్నెశ్రీ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై రచయితను అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తి సాహిత్యం సమాజంలో ఆధ్యాత్మిక విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. మన్నెశ్రీ గారి రచనలు మరింత మంది పాఠకులకు చేరేలా కృషి చేస్తానని, ఈ గ్రంథాన్ని డిజిటల్ వేదికల ద్వారా ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకురావడానికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. మన్నెశ్రీ భజన కీర్తనలు తెలుగు భక్తి సాహిత్యంలో ప్రత్యేక స్థానం సంపాదించాయని, ఈ గ్రంథం భజన బృందాలు, యువత మరియు భక్తి మార్గంలో నడిచే ప్రతి ఒక్కరికీ ఉపయోగకరమని ఆయన పేర్కొన్నారు. పుస్తక ప్రచురణకర్త నీరుడు శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ, ఈ గ్రంథం భక్తి భావాన్ని ప్రజల్లో మరింత పెంపొందించడమే కాకుండా తెలుగు సాహిత్యానికి విశిష్ట సేవగా నిలుస్తుందని తెలిపారు. భజన సంప్రదాయాన్ని భావితరాలకు అందించాలనే లక్ష్యంతో ఈ పుస్తకాన్ని ప్రచురించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని తన తండ్రి స్వర్గీయ నీరుడు విఠలయ్య స్మారకార్థంగా నిర్వహించడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. భక్తి, ఆధ్యాత్మిక విలువలను కొనసాగించడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. అమరేందర్, బీజేపీ రాష్ట్ర నాయకుడు వై. శ్రీధర్, విద్యార్థి నాయకుడు వేముల రామకృష్ణ, బలరాజ్ యాదవ్, నర్సింగ్ రావు, కన్నగారి నర్సింహ రెడ్డి, సతీష్‌కుమార్, అర్జున్ గౌడ్, మాధవ రెడ్డి, శ్రీరాములు, ఎమ్మార్వో కృష్ణ, మాజీ సర్పంచ్ శ్రీశైలం ముదిరాజ్, శ్రీనివాస్, ఎల్. సంజీవ రెడ్డి, మహేష్ యాదవ్, మహాలింగం, దామోదర్ రెడ్డి, పవన్ సాయి, కిరణ్, గిరి, లక్ష్మణ్, సాయి యాదవ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో రచయిత మన్నెశ్రీని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు

# సార్ కార్యక్రమంపై బూత్ స్థాయి అవగాహన



**సికింద్రాబాద్, విశాలభారతి:** సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు ఓటర్ ఐడి చెక్ చేయడం జరిగింది. అంబానగర్ అధ్యక్షులు కొండ కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది . దీనికి ముఖ్యఅతిథిగా మాజీ వార్డ్ మెంబర్ సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మంద జగన్ బౌద్ధ నగర్ డివిజన్ పరిధిలో ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ బౌద్ధ నగర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు అల్లం భాగ్యలక్ష్మి గౌడ్, మంద మురళి, శ్రీనివాస్, జానకిరామ్,కన్నా, చింత కింది మల్లేష్, భారతమ్మ,వీరమని, రాకేష్, బాబు, జగన్ వల్లపు మురళి సైదులు పాల్గొన్నారు.

# అమావాస్య అన్నదాన కార్యక్రమం

**సికింద్రాబాద్, విశాలభారతి :** మై ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇందిరానగర్ కాలనీ, రోడ్ నెంబర్ 5లో అమావాస్య అన్న దాన కార్యక్రమము నిర్వహించారు. సీతాఫల్ మండి మాజీ కార్పొరేటర్ ఆదం విజయకుమార్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమము గత కొన్ని నెలలుగా నిర్వహిస్తున్నమై ఫ్రెండ్స్ అసోసియేషన్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగన్, సుధీర్, శ్యామ్, మల్లికార్జున్, ఎన్. శ్రీనివాస్, రాజా రావు, కె. శ్రీనివాస్, జి. శ్రీనివాస్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రతీ కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలి

- మాజీ మంత్రి ఎర్రబెల్లి

**దేవరుప్పుల విశాలభారతి:**

మండలం, కోలుకొండ గ్రామంలోని ఓ వేడుకల మందిరంలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ పాలకుర్తి నియోజవర్గ ఎస్ఐఆర్,సభ్యత్వ నమోదు కార్యక్రమ శిక్షణ తరగతుల కార్యక్రమంలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్,మాజీ మంత్రి సత్యవతి రాథోడ్,తాటికొండ రాజయ్య,ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి,అరూరి రమేశ్ లతో కలిసి జెండా ఆవిష్కరించి ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క బూత్ కన్వీనర్ బూత్ ఆఫీసర్లతో ప్రతి ఇంటికి మీ బూత్ ఓటర్లను కలిసి మన బూత్ మన బాధ్యతగా ఓట్ల సవరణలో పాల్గొనాలని, మన గ్రామంలో ప్రతి ఒక్క ఓటర్‌ని కలిసి మన పార్టీకి లాభం చేకూర్చుకునే ప్రక్రియ ఇదజి,ముఖ్యంగా నాన్ లోకల్ ఓటర్లను గుర్తించి వారికి, మనకు లాభం జరిగే కార్యక్రమమని,నాన్ లోకల్ ఓటర్ల లిస్టు తీసుకొని వారు ఉంటున్న ప్రాంతాల్లో అక్కడ మన నాయకు




లతో వారి సమస్యలు తీర్చే అవకాశం ఉందని,ఓట్ల సవరణలో బూత్ కన్వీనర్, ముఖ్య నాయకులు, మహిళలు, సీనియర్ నాయకులతో కమిటీలు వేసుకోవాలని, బూత్ కన్వీనర్ అనేది ఒక అధికారిక VAదా కాబట్టి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, సభ్యత్వ నమోదు కోసం తిరిగే సభ్యులు ప్రతి ఒక్కరు మహిళలను కూడా ఇందులో భాగస్వామ్యం చేయ్యాలని,ముఖ్య నాయకులతో సంప్రదించి ప్రతి ఇంటికి తిరిగి సభ్యత్వ నమోదు చేపించాలజి,బూత్ కన్వీనర్లు, సభ్యత్వ నమోదు చేసేవారు గ్రామ సర్పంచ్‌లకు, సర్పంచ్ అభ్యర్థులకు, సీనియర్‌నాయకులు, మాజీ సర్పంచ్‌లకు, మాజీ యంపిటిసిలకు, సోసైటి డైరెక్టర్లకు, వార్డు మెంబర్లకు అండగా ఉండాలని, గ్రామ ఇంచార్జీలు ప్రతి గ్రామానికి ప్రతి రోజు అందుబాటులో ఉండి ఆ గ్రామంలో నాయకులను సమన్వయం చేస్తూ గ్రామంలో జరిగే విషయాలు, సమాచారం అందివ్వాలని, గ్రామ కొత్తవారు పార్టీలో చేరికపై ఆ గ్రామస్తుల అభిప్రాయం తీసుకొని చేరికలు జరపాలని,ప్రతి సమాచారాన్ని ఏరియా కమిటీ సభ్యులకు అందివ్వాలని,సర్పంచ్‌లు అభివృద్ధి దృష్టి సారిస్తూనే ప్రజలతో మమేకమై మనం చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేయ్యాలని,మండల అడహక్ కమిటని,గ్రామ ఇంచార్జీలతో, ముఖ్య నాయకులతో సమన్వయం చేసుకుంటూ గ్రామ సమస్యలు పరిష్కరించాలని, మనం చెప్పిన పనులపై ఎప్పటికప్పుడూ రివ్యూలు చేయాలని,గతంలో పదవి అనుభవించిన వాళ్ళు ఓపికతో ఉండి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఎదుర్కోని పనిచేయ్యాలని, ఎన్ని కేసులైనా ఎదుర్కోవాలని, ప్రతి కార్యకర్తకు అండగా ఉండి కొట్లాడాలని,ప్రతిపక్షంలోనే 15ఏళ్ళు పోరాటం చేసి జైలుకు కూడా పోయానని,పార్టీ కోసం ప్రతి ఒక్కరు సైనికుడై పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా కో ఆర్డినేటర్ వై సతీష్ రెడ్డి,మోటివేషనల్ స్పీకర్ శ్రీపాద రామ్, హన్మకొండ మాజీ జెడ్పీ ఛైర్మన్ సుధీర్ కుమార్,రమాకాంత్, జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి, పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండలాల అధ్యక్షులు పసునూరి నవీన్, తీగల దయాకర్, సిందే రామోజీ, మాజీ జీసీసీ చైర్మన్ గాంధీ నాయక్, కోలుకొండ సర్పంచ్ కోతి స్రవంతిప్రవీణ్, నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు,యువజన నాయకులు,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మోదీ 12 ఏళ్ల పాలన దేశాభివృద్ధికి స్వర్ణయుగం

**ఉట్కూరి అశోక్ గౌడ్**

**ఆలేరు, విశాలాభారతి:**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో గత 12 ఏళ్లుగా భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందని బీజేపీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. ఆదివారం ఆలేరు మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా మోదీ ప్రధానిగా 12 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మేధావులు, రైతులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను కలిసి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఉట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో దేశం అనేక రంగాల్లో వెనుకబడి ఉండేదని, 2014లో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం వేగవంతమైన అభివృద్ధి దిశగా పయనించిందన్నారు. నిరుపేదలు, మధ్య తరగతి ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేసిందని పేర్కొన్నారు. రైతులకు, మహిళలకు, నిరుద్యోగ యువతకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తూ వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తోడ్పాటు నందించిందన్నారు. దేశ రక్షణ వ్యవస్థను మరింత పటిష్టం చేయడంతో పాటు అంతర్జాతీయ వేదికలపై భారతదేశ ప్రతిష్ఠను మోదీ ప్రభుత్వం పెంచిందని తెలిపారు. అనంతరం ఆలేరు పట్టణంలో పర్యటించిన అశోక్ గౌడ్ పలువురు ప్రజలను కలిసి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించి వాటి



ప్రయోజనాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్, కౌన్సిలర్ పాశికంటి సంపత్, జిల్లా కార్యదర్శి కామిటికారి కృష్ణ, కౌన్సిల్ సభ్యుడు బోగ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు ఎలుగల వెంకటేష్, అంకిరెడ్డి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మాసంపేట రాజు, జిల్లా నాయకులు తునికి దశరథ్, ఐడియా శ్రీనివాస్, శాంతిరెడ్డి, ములుగు రాజు, తెరాల శంకర్, నరసింహులు, పూల హనుమంతు, బైరి మహేందర్ గౌడ్, కొరుటూరు మధు, శ్యామల శ్రీకాంత్, గిరిబోయిన పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# సాహెబ్‌నగర్‌లో సామ రంగారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**డాక్టర్ ఎం. సాయి కిరణ్ రెడ్డి సేవలు – వందలాది మందికి ఆరోగ్య పరీక్షలు, ప్రజలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యమన్న సామ రంగారెడ్డి**

**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :**

సాహెబ్‌నగర్‌లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి కళ్యాణ మండపంలో సామ రంగారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, మల్లా'స్ న్యూరో క్లినిక్ డాక్టర్ ఎం. సాయి కిరణ్ రెడ్డి సౌజన్యంతో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించగా, వందలాది మంది ఆరోగ్య పరీక్షలు చేయించుకుని నిపుణుల వైద్య సలహాలు పొందారు. ఈ కార్యక్రమానికి ఎల్‌బీనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ సామ రంగారెడ్డి, బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌నాథ్, బీజేపీ మాజీ కౌన్సిలర్ అంజన్ కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు విజయ్ నేత, రంగారెడ్డి అర్బన్ జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రీధర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో సామ రంగారెడ్డి ఫౌండేషన్ తరపున పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజా సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడతామని అన్నారు. శిబిరంలో డాక్టర్ ఎం. సాయి కిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో రోగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వివిధ వ్యాధులపై వైద్య సూచనలు, అవసరమైన చికిత్సలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ ఉపాధ్యక్షులు పవన్ రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేష్ గౌడ్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు వెంకటేష్, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్, సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, ప్రభాకర్ యాదవ్, మురళి, విజయ్, నరసింహ, నాగేష్, సిద్ధేశ్వర్, సునీల్ రెడ్డి, కిషోర్ కుమార్, అఖిల్ గౌడ్, గిరి గౌడ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కాలేజ్ – రైల్వే గేట్ రహదారి పనులు వెంటనే పూర్తి చేయాలి

**సిపిఎం మండల కార్యదర్శి సాంబశివరావు**



**విశాల భారతి, మణుగూరు :** మణుగూరు డిగ్రీ కాలేజ్ దగ్గర నుండి రైల్వే గేట్ వరకు సెంటర్ లైటింగ్‌తో కూడిన ఆధునిక రహదారి నిర్మాణానికి రూ.11 కోట్లు మంజూరు చేసినప్పటికీ, పనులు మధ్యలో నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం నాడు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిరోజూ విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు మరియు స్థానిక ప్రజలు ఈ రహదారిపై ప్రయాణిస్తున్నారని, పనులు అసంపూర్తిగా ఉండటంతో దుమ్ము, గుంతలు మరియు ట్రాఫిక్ సమస్యల కారణంగా నానా అవస్థలు పడుతున్నారని ఆయన తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, నిలిచిపోయిన రహదారి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కోట్ల రూపాయల ప్రజాధనంతో చేపట్టిన అభివృద్ధి పనులు ఆలస్యం కావడం బాధాకరమని, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని సత్రపల్లి సాంబశివరావు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు, కొడిశాల రాములు. మండల కార్యదర్శి వర్గ సభ్యులు దామల వెంకన్న. సున్నం మల్లేష్. దొడ్డి నిర్మల. పల్లప్ నాగేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు రహదారి పనులను త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# రత్నాలవాగు ఫ్లైఓవర్ వద్ద స్కూటీ ప్రమాదం

**యువకుడికి తీవ్ర గాయాలు**






**ఆలేరు, విశాలాభారతి:** ఆలేరు పట్టణంలోని రత్నాలవాగు ఫ్లైఓవర్ సమీపంలోని స్మశానం వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికుల సమాచారం మేరకు రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామానికి చెందిన యువకుడు స్కూటీపై ప్రయాణిస్తుండగా అదుపు తప్పి ప్రమాదానికి గురయ్యాడు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. తీవ్ర గాయాలపాలైన యువకుడిని ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. యువకుడి తలకు, శరీరంలోని పలు భాగాలకు గాయాలైనట్లు వైద్యులు తెలిపారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలు ఇంకా తెలియరాలేదు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. ఈ ఘటనతో ఫ్లైఓవర్ పరిసర ప్రాంతంలో కొంతసేపు ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి.

# బ్లూకోల్ట్ వాహనాన్ని ఢీ కొట్టిన లారీ

**కానిస్టేబుల్ మంగీలాల్, హోంగార్డ్ శ్రీనివాస్ రావుకు గాయాలు**



**బూర్గంపాడు / విశాలభారతి:** బూర్గంపాడు మండల పరిధిలోని సోంపల్లి ఇసుక ర్యాంపు వద్ద గ్రామస్తులు లారీలను అడ్డుకుంటున్నారని సమాచారం రాగా బూర్గంపాడు బ్లూకోల్ట్ సిబ్బంది అయినా మంగీలాల్ మరియు శ్రీనివాసరావులు వెళ్లి అక్కడ సోంపల్లి గ్రామస్తులకు సర్ది చెప్పి లారీలను పంపిస్తూ తిరుగు ప్రయాణంలో దోమలవాగు సమీపంలో అతివేగంగా వస్తున్న ఏపీ16టీజే3569 నెంబర్ గల లారీ బ్లూకోల్ట్ వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదానికి కారణం డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడిపినట్లు స్పష్టమవుతుంది. ఈ ప్రమాదంలో కానిస్టేబుల్ మంగీలాల్ మరియు హోంగార్డ్ శ్రీనివాసరావుకు గాయాలు కాగా బైకు మరియు రెండు ట్యాబులు ధ్వంసం అయినట్లు ఎస్. హెచ్. ఓ.మేడ ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు.ఇట్టి సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు పేర్కొన్నారు.

# ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చండి




**ముషీరాబాద్,విశాలభారతి:** కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైపు ఆశ గా చూస్తున్న ఆర్టీసీ కార్మికులకు న్యాయం చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చాలని తెలంగాణ ఆర్టీసీ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక వ్యవస్థాపక చైర్మన్ గోధుమల కుమారస్వామి కోరారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఆర్టీసీ కార్మికులు కీలకపాత్ర పోషిస్తే రాష్ట్ర ఏర్పడిన తర్వాత పాలకులు కార్మికుల ఆశలను వమ్ము చేశారని మండిపడ్డారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆకాంక్షల వేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ విట్టల్, పాశం యాదగిరి, కుమారస్వామి హాజరై మాట్లాడారు. ఆర్టీసీ కార్మికులను అనాదిగా యూనియన్లు మోసం చేస్తూనే ఉన్నాయని, ఆర్టీసీ కార్మికుల బతుకులు యూనియన్ నాయకుల వల్ల అధ్వానంగా మారాయని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతభత్యాలు సౌకర్యాలు లభిస్తాయని నమ్మిన కార్మికులకు గత ప్రభుత్వం ఈ ప్రభుత్వం కూడా నిరాశ కలిగించడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని ప్రకటించినందున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వంలో విలీనం చేసి కార్మికులకు ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్టీసీ యూనియన్ నాయకులు హనుమంతు ముదిరాజ్, జక్కుల మల్లేశం, సాజిద్, రవి కిరణ్, పాండు, శ్రీపాల్ బాబు, రాజయ్య నాయక్, రాజేందర్, నరేందర్, హేమలత, జమున, లావణ్య, అశ్విని, తులసి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్రామ శాఖకు నూతన నాయకత్వం

**క్యాసగళ్ల మల్లేష్ ఏకగ్రీవ ఎన్నిక**

**మోటకొండూరు, విశాలభారతి:** మోటకొండూరు మండలంలోని అమ్మనబోలు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా క్యాసగళ్ల మల్లేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుల ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగాపురం మల్లేష్ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నూతన గ్రామ శాఖ కమిటీ కృషి చేయాలని ఆకాంక్షించారు. పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తూ గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని క్యాసగళ్ల మల్లేష్‌కు సూచించారు. నూతనంగా ఎన్నికైన క్యాసగళ్ల మల్లేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శీల బాలకృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఒక్క ఓటు కూడా పోకూడదు... కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి





**ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణలో అర్హులందరి ఓటు హక్కు పరిరక్షణే లక్ష్యం – బొంగ్లూర్ శిక్షణా శిబిరంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి**

**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :**

రాష్ట్రంలో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అర్హులైన ప్రతి ఓటరిని గుర్తించి వారి ఓటు హక్కును కాపాడేందుకు కాంగ్రెస్ శ్రేణులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా వ్యవహరించాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితా సవరణలో చిన్న నిర్లక్ష్యం కూడా పార్టీకి, ప్రజాస్వామ్యానికి నష్టం కలిగించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీకి చెందిన బూత్ లెవెల్ ఏజెంట్ల (బీఎల్ఏలు) కోసం బొంగ్లూర్ గేటు సమీపంలోని ప్రమిదా గార్డెన్స్‌లో ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, పీసీసీ ట్రైనింగ్ కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్న ఓట్లు తొలగించబడిన ఘటనలు చోటుచేసుకున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి పరిస్థితులు తెలంగాణలో తలెత్తకుండా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. బీఎల్ఓలు నిర్వహించే ఇంటింటి సర్వే ప్రక్రియలో కాంగ్రెస్ శ్రేణులు కూడా భాగస్వాములై అర్హులైన ప్రతి ఓటరు పేరును జాబితాలో ఉండేలా చూడాలని అన్నారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. అర్హులైన ఒక్కరి పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా కాపాడుకోవడం ప్రతి కార్యకర్త కర్తవ్యం అని మల్‌రెడ్డి స్పష్టం చేశారు. గ్రామాలు, కాలనీలు, బస్తీల స్థాయిలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి ఓటర్ల వివరాలను పరిశీలించాలని సూచించారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటర్ల జాబితా అత్యంత కీలకమని అన్నారు. కాంగ్రెస్ పార్టీపై జరుగుతున్న రాజకీయ కుట్రలను కార్యకర్తలు అప్రమత్తంగా గుర్తించాలని సూచించారు. ఇంటింటికీ తిరిగి ఓటర్ల వివరాలు సేకరించే సమయంలో కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ప్రజలను కలుసుకుని అవగాహన కల్పించాలని కోరారు. పీసీసీ ట్రైనింగ్ కమిటీ ఛైర్మన్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. బీఎల్ఏలు ఓటరు జాబితా ప్రక్రియలో కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. జాబితాలో పొరపాట్లు, అర్హుల పేర్లు లేకపోవడం, అనర్హుల పేర్లు ఉండడం వంటి అంశాలను వెంటనే గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అవసరమైతే అభ్యంతరాలు నమోదు చేసి అప్పీల్ ప్రక్రియను వినియోగించుకోవాలని చెప్పారు. శిక్షణా కార్యక్రమంలో నియోజకవర్గ బీఎల్ఓల శిక్షకుడు చైతన్య కృష్ణారెడ్డి ఓటరు జాబితా సవరణ విధానం, ఇంటింటి సర్వే నిర్వహణ, ఫారాల వినియోగం, ప్రజలతో సమన్వయం, అభ్యంతరాల నమోదు, ఓటర్ల ధృవీకరణ ప్రక్రియ తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, బీఎల్ఏలు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టి అర్హులైన ప్రతి ఓటరిని గుర్తించి వారి ఓటు హక్కును పరిరక్షించేందుకు కృషి చేస్తామని సంకల్పం వ్యక్తం చేశారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ నేపథ్యంలో నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమం కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపగా, రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం కావడానికి దోహదపడుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డి,రాష్ట్ర యువజన నాయకులు మల్‌రెడ్డి అభిషేక్ రెడ్డి, బాటసింగారం రైతు సహకార సంఘం ఛైర్మన్ కొత్తపల్లి జయపాల్ రెడ్డి, అబ్దుల్లాపూర్మెట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బింగి దేవదాస్ గౌడ్, టీపిసిసి కార్యదర్శి కొత్త కురుమ శివకుమార్, ఇబ్రహీంపట్నం సీనియర్ నాయకులు శేఖర్ (మామ), అబ్దుల్లాపూర్మెట్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రవీందర్ రెడ్డి,పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి, గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ భాస్కర చారి, పెద్ద అంబర్పేట్ డివిజన్ అధ్యక్షులు పండుగల రాజు,కుంట్లూరు డివిజన్ అధ్యక్షులు భీమగోని భాస్కర్, అబ్దుల్లాపూర్ మెట్టు మండలం వివిధ గ్రామాల సర్పంచులు కోట ప్రభాకర్ రెడ్డి, పల్లె అవిలయ్య యాదవ్ వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచ్ మూల మహేష్ గౌడ్ మాజీ మున్సిపల్ ఛైర్మన్ చెవుల స్వప్న చిరంజీవి, వైస్ ఛైర్మన్ సిద్దంకి కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు పసుల రాజేందర్ ముదిరాజ్, శ్రీరాములు, వడ్డేపల్లి విద్యా విజేందర్ రెడ్డి, సుప్రసేనారెడ్డి, బుర్ర సురేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దండం రాజశేఖర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ నాయకులు పాలడుగు నాగార్జున, కొండల గౌడ్ పాటు యువజన కాంగ్రెస్ నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో గుట్కా గ్యాంగ్‌పై పోలీసుల గట్టిదెబ్బ

- **కిరాణా దుకాణాల్లో నిషేధిత టొబాకో దందా బట్టబయల**
- **పాలమాకులలో గుట్కా విక్రేతలపై కేసులు నమోదు**



**రాజేంద్రనగర్, విశాలభారతి :** శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత పదార్థాలపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. శంషాబాద్ పోలీసులు, ఈగల్ టీమ్ నార్కోటిక్ డ్రగ్ విభాగం సంయుక్తంగా పాలమాకుల, పెద్ద షాపూర్ మరియు ముచ్చింతల గ్రామాలలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా పాలమాకుల గ్రామంలోని కొన్ని కిరాణా దుకాణాల్లో నిషేధిత టొబాకో ఉత్పత్తులు, గుట్కా ప్యాకెట్లు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ముఖ్యంగా ప్రవీణ్ కుమార్, రోహిత్ కుమార్ నిర్వహిస్తున్న దుకాణాలలో పెద్ద మొత్తంలో నిషేధిత గుట్కా ప్యాకెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నిషేధిత పదార్థాల విక్రయంపై ఎలాంటి రాజీ ఉండదని, ఇలాంటి కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని అధికారులు హెచ్చరించారు.

## బాలంపేట్ వాసికి నంది పుస్కారం






**విశాలభారతి, కొడంగల్:** దౌల్తాబాద్ మండల పరిధిలో ఉన్న బాలంపేట్ గ్రామానికి చెందిన నాట్య కలమండలి కష్టుమ్ డిజైనార్ అశోక్ కు తెలంగాణ స్ఫూర్తి నంది పురస్కారం అవార్డు తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో ఈ నంది అవార్డు పుస్కారం అందుకున్నారు. దౌల్తాబాద్ మండలం , బాలంపేట్ గ్రామ ప్రజలు హర్శ్యం వ్యక్తం చేశారు. అశోక్ మాట్లాడుతూ గత నలభై సంవత్సరాల నుంచి డ్రామా కంపెనీ ద్వారా వివిధ పత్రాలకు కష్టుమ్ డిజైనార్ గా మేకప్ డిజైనార్ గా పని చేసినందుకు గుర్తింపుగా ఈ నంది పుస్కారం అవార్డు రావడం మా కష్టానికి ఫలితం దొరికిందని సొంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ వచ్చిన తరువాత గత పది ఏండ్లుగా కళకారులను ఏ ప్రభుత్వం గుర్తించలేదు ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళకార్లను గుర్తించి వార్డులు, వారికీ సహాయ సహకారాలు అందిస్తుంది ఈ సందర్భంగా తెలుగు వెలుగు సాహితీ సేవా కార్యక్రమనికి, రాష్ట్ర ప్రభుత్వ నికి ధన్యవాదములు తెలిపారు.

## తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యుడిగా చాలకని వెంకట్ యాదవ్

- **న్యాయవాదుల సేవలకు గుర్తింపుగా అభినందనలు: మధు యాష్కి గౌడ్**



**విశాలభారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యుడిగా వరుసగా రెండోసారి విజయం సాధించిన ప్రముఖ న్యాయవాది చాలకని వెంకట్ యాదవ్ ని మధు యాష్కి గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు, సామాజిక వేత్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వెంకట్ యాదవ్ కి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ.. న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ, బార్ కౌన్సిల్‌లో సమర్థవంతమైన సేవలు అందించినందుకే వెంకట్ యాదవ్ ని న్యాయవాదులు మరోసారి ఆదరించి గెలిపించారని పేర్కొన్నారు. న్యాయవాదుల సంక్షేమం, వృత్తి అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు.ఈ సందర్భంగా వెంకట్ యాదవ్ కి పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం మాట్లాడిన వెంకట్ యాదవ్ తనపై నమ్మకం ఉంచి మరోసారి గెలిపించిన న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. బార్ కౌన్సిల్ సభ్యుడిగా న్యాయవాదుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం మరింత బాధ్యతతో పనిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు, అభిమానులు పాల్గొని వెంకట్ యాదవ్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## శంషాబాద్‌లో వ్యక్తి గల్లంతు కేసు నమోదు



**రాజేంద్రనగర్, విశాలభారతి :** శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తి గల్లంతైన ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం, కావ్వగూడ గ్రామానికి చెందిన తన్నెర్ లక్ష్మి (32) తన భర్త తన్నెర్ మాధవ్ (40) గల్లంతైనట్లు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదులో తెలిపిన వివరాల ప్రకారం, మాధవ్ మేస్త్రీగా పనిచేస్తూ కుటుంబంతో కలిసి గత రెండేళ్లుగా కావ్వగూడలో నివసిస్తున్నాడు. ఈ నెల 11వ తేదీ ఉదయం సుమారు 7 గంటల సమయంలో, పనికి వెళ్తున్నానని చెప్పి TS13EF5796 నంబరు గల బైక్‌పై ఇంటి నుంచి బయలుదేరిన మాధవ్, అప్పటి నుంచి తిరిగి ఇంటికి రాలేదు. తన భర్త కోసం బంధువుల ఇళ్లు మరియు పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో లక్ష్మి శంషాబాద్ పోలీసులను ఆశ్రయించింది. గల్లంతైన మాధవ్ ఎత్తు సుమారు 5.6 అడుగులు, పసుపు రంగు చర్మం, లేత గోధుమ రంగు చొక్కా మరియు ప్యాంటు ధరించి ఉన్నట్లు తెలిపింది. అతను తెలుగు మరియు హిందీ భాషలు మాట్లాడగలడని వివరించింది. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎస్ఐఆర్‌పై ప్రజలు అవగాహన పెంచుకోవాలి



**యాదాద్రి భువనగిరి, విశాలాభారతి:** ఎస్ఐఆర్ (ప్రత్యేక ఓటరు సవరణ) ప్రక్రియపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. భువనగిరి పట్టణంలోని 5వ వార్డు కౌన్సిలర్ తుమ్మల యాస్మిన్ నగేష్ నివాసానికి వచ్చిన సందర్భంగా ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడారు. నిజమైన ఓటరు ఒక్కరి ఓటు కూడా తొలగించబడకుండా చూసే బాధ్యత బీఎల్ఓలు, బీఎల్ఏలపై ఉందన్నారు. బీఎన్ తిమ్మాపురం భూ నిర్వాసితులను ప్రభుత్వం మాయమాటలతో మోసం చేస్తోందని ఆరోపిస్తూ, బాధితులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 5వ వార్డులో ఇంటింటికి తిరిగి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్, రాష్ట్ర నాయకుడు పోతంశెట్టి రవీందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాయ దశరథ్, నర్ల నర్సింగరావు, కోళ్ల బిక్షపతి, చందా మహేందర్ గుప్తా, సుర్వి శ్రీనివాస్ గౌడ్, సోమ నర్సయ్య, పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం, కౌన్సిలర్ బండారు స్వర్ణలత, ప్రధాన కార్యదర్శి ఉడత భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త పనిచేయాలి




**కుంజా ధర్మా**

**భద్రాచలం, విశాలభారతి:**

భద్రాచలంలో బీజేపీ నియోజకవర్గ కార్యాలయంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు కుంజా ధర్మా మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ దేశంలో అత్యంత క్రమశిక్షణ కలిగిన పార్టీ అని అన్నారు. పార్టీ అభివృద్ధి, బలోపేతం కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త ఒక బాధ్యతను స్వీకరించి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను గ్రామస్థాయికి తీసుకెళ్లి ప్రజల్లో పార్టీపై మరింత విశ్వాసం పెంచే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే కార్యక్రమాలు, సభ్యత్వ విస్తరణ, బూత్ స్థాయి నిర్మాణం మరియు పార్టీ సంస్థాగత బలోపేతంపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా ప్రజా సమస్యలకు సంబంధించిన పలు అంశాలపై సమావేశంలో చర్చించి తీర్మానాలు చేశారు. ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో ప్రభుత్వం నిర్ణయించిన మేరకే ఫీజులు వసూలు చేయాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మరియు ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని, SIR కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, భద్రాచలం పట్టణంలోని అధ్వానంగా ఉన్న డ్రైనేజీలు, వీధిలైట్లు, రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని, అర్హులైన పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం ఉచితంగా ఇసుక అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ప్రధాన ఎజెండాగా సమావేశంలో తీర్మానించడమైనది. అలాగే ఈ సందర్భంగా ఇటీవల పార్టీలో కీలక బాధ్యతలు స్వీకరించిన బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు కుంజా ధర్మా, బీజేపీ రాష్ట్ర ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుంజా సంతోష్, బీజేపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు ములిశెట్టి రాంమోహన్ రావులను పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ భద్రాచలం మండల ఇంచార్జ్ తాటి పాముల ఐలయ్య, మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, నాయకులు నిడదవోలు నాగబాబు, పి.సి. కేశవ్, ముత్యాల చంద్రశేఖర్, చెల్లుబోయిన వెంకన్న, ఆవుల సుబ్బారావు, అల్లాడి వెంకటేశ్వరరావు, దేవరపల్లి వెంకటేశ్వర్లు, అల్లాడి వెంకట సుబ్బారావు, శేర్ శ్రీనివాస్, గంగులకుర్తి రామాచారి, జి. వెంకటేశ్వర్లు, గార్లపాటి శ్రీనివాస్, అన్నం సాయి లక్ష్మణ్, మండల గురుసాయి, జె. ప్రభాకర్, లంకా విమల, కెల్లా అప్పారావు, సి.హెచ్. పాపయ్య, పి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెం.20 రద్దు చేయాలి – ఏకో టౌన్ డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా భారీ పాదయాత్ర



**విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్:**

బండరవీర్యాల రెవెన్యూ పరిధిలోని చిన్నరావిరాల గ్రామ పంచాయతీ సర్వే నంబర్ 268లో ప్రతిపాదిత 494 ఎకరాల ఏకో టౌన్ డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని, ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.20ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని పలు గ్రామాల ప్రజలు ఆదివారం భారీ పాదయాత్ర నిర్వహించారు. పిల్లాయిపల్లి గ్రామం నుంచి ప్రారంభమైన ఈ పాదయాత్ర సద్దుపల్లి జంక్షన్ వరకు కొనసాగింది. అక్కడ గ్రామస్తులు, ప్రజా సంఘాల నాయకులు కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారిపై బైఠాయించి డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ పీపుల్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొంగు వెంకటేష్ గౌడ్ గ్రామస్తుల ఉద్యమానికి సంఘీభావం ప్రకటించారు. సద్దుపల్లి జంక్షన్ వద్ద జరిగిన నిరసన సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రజల అభిప్రాయాలను పక్కనబెట్టి గ్రామాల మధ్యలో భారీ డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం అన్యాయమన్నారు. ఏకో టౌన్ డంపింగ్ యార్డ్ కారణంగా భూగర్భ జలాలు కలుషితమయ్యే ప్రమాదం ఉందని, ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుందని, రైతుల వ్యవసాయం మరియు యువత భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.చిన్నరావిరాల, పిల్లాయిపల్లి, బండరావిరియాల, కావడిపల్లి, దేశ్‌ముఖి, జగత్‌పల్లి, గౌరెల్లి, బాచారం, తరామాటిపేట, పెద్దగూడం, పిగ్లీపూర్, అబ్దుల్లాపూర్‌మెట్, బలిజగూడ, సద్దుపల్లి తదితర గ్రామాల ప్రజల ఆందోళనలను ప్రభుత్వం గౌరవించాలని ఆయన కోరారు. గ్రామాల భవిష్యత్తు, పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని జీవో నెం.20ను వెంటనే రద్దు చేసి డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల హక్కుల కోసం జరుగుతున్న ఈ ఉద్యమానికి బీసీ పీపుల్స్ ఫెడరేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని బొంగు వెంకటేష్ గౌడ్ స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజల మనోభావాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని గ్రామస్తులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రైతాంగ సుభిక్షం కోరుతూ చిలుకూరులో ఆధ్యాత్మిక సంగీత యజ్ఞం

**చిలుకూరి బాలాజీ ప్రధాని అర్చకులు రంగరాజన్ ఆధ్వర్యంలో**



**హైదరాబాద్, జూన్ 14విశాల భారతి:** సకాలంలో వర్షాలు కురిసి ప్రజలు, రైతాంగం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ చారిత్రాత్మక చిలుకూరు బాలాజీ దేవాలయంలో జ్యేష్ఠ అమావాస్య సందర్భంగా వేణునాదం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు. జ్యేష్ఠ అమావాస్య, రోహిణి నక్షత్రం కలిసిన పుణ్యదినాన నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో వేణు విద్వాంసుడు అనంత కృష్ణ మధురమైన వేణుగానంతో భక్తులను ఆధ్యాత్మిక భావనలో ముంచెత్తారు. ఆయనకు వెంకట నాగ సాయి శర్మ మృదంగంపై, పవన్ సింగ్ వయోలిన్‌పై సహకరించారు.రైతాంగానికి అనుకూలంగా వర్షాలు కురవాలని, భూగర్భ జలాలు పునరుద్ధరించబడాలని, ప్రకృతి సమతుల్యత నెలకొనాలని ఆలయ వేదికగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎలాంటి వాణిజ్య ఉద్దేశాలు లేకుండా పూర్తిగా నిష్కామ భక్తితో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం.సనాతన ధర్మంలో సంగీతాన్ని దైవారాధనకు శ్రేష్ఠ సాధనంగా భావిస్తారని, అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ వేణునాదం ద్వారా ప్రకృతి శ్రేయస్సు కోసం సామూహిక ప్రార్థనలు చేపట్టినట్లు ఆలయ వర్గాలు పేర్కొన్నాయి.కార్యక్రమం ముగింపులో సర్వే జనాః సుఖినో భవంతు మరియు లోకాః సమస్తాః సుఖినో భవంతు మంత్రోచ్చారణలతో ప్రత్యేక మంగళ ప్రార్థనలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి భూమి పచ్చదనంతో కళకళలాడాలని భక్తులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిలుకూరి బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు రంగరాజన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాఠశాలల పునఃప్రారంభం

**శుభ్రత కార్యక్రమాలతో సిద్ధమైన ఉపాధ్యాయులు**







**మొయినాబాద్, జూన్ 14(విశాల భారతి ):** రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో మొయినాబాద్ మండల, మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులు ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం రోజున ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి పాఠశాల ఆవరణలను పరిశుభ్రం చేయించారు. తరగతి గదులు, ప్రాంగణాలను నీటితో కడిగి శుభ్రపరిచారు. అలాగే పాఠశాలల పరిసరాల్లో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి విద్యార్థులకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించే చర్యలు చేపట్టారు. ఉపాధ్యాయులు, సిబ్బంది కలిసి శ్రమదానం చేస్తూ పాఠశాలలను ప్రారంభోత్సవానికి సిద్ధం చేశారు. విద్యార్థులకు స్వాగతం పలికేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. సోమవారం నుంచి కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులు ఉత్సాహంగా పాఠశాలలకు హాజరు కావాలని వారు కోరారు.

## 'రన్ ఫర్ కల్చర్ – రన్ ఫర్ చేంజ్'లో భారీ స్పందన

**ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని సజ్జనార్ పిలుపు!**

**రాజేంద్రనగర్, విశాల భారతి :** చేవెళ్ల నియోజకవర్గంలోని శంకర్‌పల్లి మండలం పొద్దుటూరు గ్రామ పరిధిలోని మొకిల ఎక్స్‌పీరియంలో ఆదివారం "రన్ ఫర్ కల్చర్ - రన్ ఫర్ చేంజ్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన 5 కిలోమీటర్ల రన్‌లో యువతతో కలిసి పాల్గొని సందేశాత్మకంగా ముందుకు నడిపించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో యువత, పర్యావరణ ప్రేమికులు, స్థానిక ప్రజలు పాల్గొని ఉత్సాహంగా పరుగులు తీశారు. అనంతరం మాట్లాడిన సజ్జనార్, ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వినియోగం కారణంగా భూతాపం పెరిగి వాతావరణ మార్పులు తీవ్రతరమవుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను అధిగమించాలంటే మార్పు ప్రతి ఇంటి నుంచే ప్రారంభం కావాలని సూచించారు. పర్యావరణ హిత జీవన విధానాలను అలవర్చుకోవడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన, సురక్షితమైన ప్రకృతిని అందించగలమని పేర్కొన్నారు.




# ఫేక్ గాళ్లతో జాగ్రత్త

ప్రస్తుతం సోషల్ మీడియా యుగం నడుస్తున్నది. సామాజిక మాధ్యమాలను ప్రపంచమంతా వాడేస్తున్నారు. ఈ క్రమంలో ఫేక్ ఐడీలు కూడా పుట్టుకొచ్చేస్తున్నాయి. ముఖ్యంగా ఫేమ్ ఉన్న వారి పేర్లతో ఐడీలను క్రియేట్ చేసే సైబర్ నేరగాళ్ల సంఖ్య కూడా భారీగా పెరిగిపోతున్నది. తాజాగా అగ్ర కథానాయిక మీనాక్షి చౌదరి కూడా ఈ ఫేక్ ఐడీ బారిన పడింది. తన పేరుతో ఎవరో ఫేక్ ఐడీని క్రియేట్ చేశారు. దీనిపై ఆమె స్పందిస్తూ 'ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నా పేరు, ఫొటో, ఫేక్ నంబర్‌తో ఫేక్ ఐడీని క్రియేట్ చేసి మోసాలకు తెగబడుతున్నట్టు నా దృష్టికి వచ్చింది. ఎవరికైనా ఈ ఫేక్ నంబర్‌తో కాల్ కానీ, మెసేజ్ కానీ వస్తే, వెంటనే రిపోర్ట్ చేయండి. ఇలాంటి ఫేక్ ఐడీల విషయంలో జనం అలెర్ట్‌గా ఉండాలి. లేకపోతే సర్వస్వం కోల్పోవాల్సి వస్తుంది' అంటూ పేర్కొన్నది మీనాక్షి చౌదరి.

## జూనియర్ అసిస్టెంట్లకు ప్రమోషన్లలో ప్రాధాన్యత ఇవ్వాలి

- పదోన్నతల్లో తీవ్రంగా నష్టపోతున్నామని ఆందోళన
- తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ రైట్స్ అసోసియేషన్ డిమాండ్



**ముషీరాబాద్, విశాల భారతి**: టిఎస్పిఎస్సి ద్వారా నియమితులైన గ్రూప్ 4 జూనియర్ అసిస్టెంట్లకు ప్రమోషన్లలో ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ రైట్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. సూపర్ న్యూమరారీ జూనియర్ అసిస్టెంట్లు పోటీ పడితే 20 సంవత్సరాల పైగా పదోన్నతి ఆలస్యమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అసోసియేషన్ రాష్ట్రస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులుగా పరమాత్మ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా విజయ రామరాజు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 81, 85 ద్వారా వీఆర్ఏలను సూపర్ న్యూమరరీ పోస్టుల్లో నియమించిన గత ప్రభుత్వం, వారిని ఉన్నపలంగా రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రెగ్యులర్ ఉద్యోగులుగా పరిగణిస్తూ ప్రమోషన్లు ఇచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వీటిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కొంతమంది అధికారుల చర్యల వల్ల ఈ ప్రయత్నాలు జరుగుతున్నాయని వెంటనే విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. సూపర్ న్యూమరారీ పోస్టుల్లో విలీనమైన వారికి సాధారణ కేడర్ ఉద్యోగులతో సమానంగా సీనియార్టీ ప్రొబేషన్ పదోన్నతి అవకాశాలు కల్పించడం నియామకాలకు విరుద్ధమన్నారు. ప్రభుత్వ చర్యలతో జూనియర్ అసిస్టెంట్లు రికార్డ్ అసిస్టెంట్లు ఆఫీస్ సబార్డినేటర్లు ఇతర సిబ్బంది పదోన్నతుల్లో తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రూప్ 4 ద్వారా నియమితమైన జూనియర్ అసిస్టెంట్లకు ప్రమోషన్లలో ప్రాధాన్యత ఇస్తూ ఉద్యోగుల హక్కులను కాపాడాలని కోరారు. రెవెన్యూ శాఖలో ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం చట్టపరమైన పోరాటాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ అసిస్టెంట్లతో మాట్లాడి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కార్యాచరణ ప్రకటించే ముందుకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ కార్యవర్గం ప్రతినిధులు దుర్గ భవాని, సుమన్ నాయక్, చంద్రమోహన్, గౌతమ్, సాయి పవన్, రమేష్ నాయక్, మణిక్రాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శివలింగాపురంలో అధ్వానంగా డ్రైనేజీ వ్యవస్థ

- ఇళ్ల మురుగునీరు రోడ్డుపైకి.. ప్రజలకు తీవ్ర ఇబ్బందులు
- మున్సిపాలిటీ,అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం



**విశాల భారతి, మణుగూరు :** మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురం గ్రామం 9వ వార్డులో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సైడ్ డ్రైనేజీలు పలు చోట్ల ధ్వంసమైపోవడం, మరికొన్ని చోట్ల పూర్తిగా ఊడిపోవడంతో ఇళ్ల నుంచి వచ్చే మురుగునీరు రోడ్లపైకి చేరుతోంది. దీంతో రోడ్లు బురదమయంగా మారి నడిచేందుకు, వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి. వర్షాలు కురిసిన సమయంలో సమస్య మరింత తీవ్రంగా మారి ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికే ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వల్ల దుర్వాసన వెదజల్లడంతో పాటు దోమలు పెరిగి అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై మున్సిపల్ కమిషనర్‌కు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి ధ్వంసమైన డ్రైనేజీలను మరమ్మతు చేసి, మురుగునీరు రోడ్లపైకి రాకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని వార్డు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సమస్యను నిర్లక్ష్యం చేస్తే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

## చెట్ల నరికివేతతో విద్యుత్, ఇంటర్నెట్ సేవలకు అంతరాయం

- 24 గంటలపాటు అంధకారంలో 14వ వార్డు ప్రజలు
- మున్సిపల్ సిబ్బంది తీరుపై స్థానికుల ఆగ్రహం





**మొయినాబాద్, జూన్ 14(విశాలభారతి):** భారీ వర్షాలు, గాలిదుమారంతో చెట్టు కొమ్మ విరిగి విద్యుత్ తీగలపై పడిన ఘటనను ఆసరాగా చేసుకుని మున్సిపల్ సిబ్బంది చెట్లను ఇష్టానుసారంగా నరికివేశారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనలో విద్యుత్ తీగలతో పాటు ఇంటర్నెట్ కేబుళ్లు కూడా తెగిపోవడంతో సురంగల్ గ్రామంలోని 14వ వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సురంగల్ గ్రామంలోని హనుమాన్ దేవాలయం సమీపంలో ఉన్న వేపచెట్టు కొమ్మ విరిగి విద్యుత్ తీగలపై పడటంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అనంతరం మున్సిపల్ సిబ్బంది జేసీబీ సహాయంతో విద్యుత్ తీగల కింద ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే క్రమంలో విద్యుత్ తీగలు, ఇంటర్నెట్ కేబుళ్లు కూడా తెగిపోయినట్లు స్థానికులు ఆరోపించారు. దీంతో 14వ వార్డులోని కొంత ప్రాంతంలో దాదాపు 24 గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఉక్కపోత వాతావరణంలో రాత్రింబవళ్లు విద్యుత్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడినట్లు తెలిపారు. విద్యుత్ పునరుద్ధరణలో జాప్యంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికుల ఆరోపణల ప్రకారం, చెట్ల కొమ్మలను మాత్రమే తొలగించాల్సిన చోట వేప, కానుగ చెట్లను వేర్లతో సహా తొలగించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ చర్యల వల్ల పర్యావరణానికి నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు.

### ఇరవై ఏళ్లుగా పెంచుకున్న చెట్లను పీకేశారు

ఇరవై ఏళ్లుగా ఎంతో ప్రేమగా పెంచుకున్న చెట్లను నా అనుమతి లేకుండా వేర్లతో సహా పీకివేయడం బాధాకరం. చెట్లు నలుగురికి నీడనివ్వడమే కాకుండా ప్రాణవాయువును అందిస్తాయి. కొమ్మలు తొలగించాల్సిన అవసరం ఉంటే తొలగించవచ్చు గానీ, మొత్తం చెట్లనే పీకివేయడం సమంజసం కాదు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేస్తాను అని ఇంటి యజమాని నిర్దుల ఇంద్రారెడ్డి తెలిపారు.

నిర్దుల ఇంద్రారెడ్డి, ఇంటి యజమాని

### మేము కొమ్మలను మాత్రమే కటింగ్ చేస్తాం

వర్షాకాలంలో విద్యుత్ తీగలకు తగిలే చెట్ల కొమ్మలను మాత్రమే తొలగిస్తాం. ఆ పనులను కూడా సాధారణంగా కార్మికుల సహాయంతో నిర్వహిస్తాం. జేసీబీలతో చెట్లను తొలగించడం విద్యుత్ శాఖ విధానం కాదు. చెట్లను వేర్లతో సహా తొలగించాల్సి వస్తే సంబంధిత శాఖల అనుమతులు అవసరం. విద్యుత్ శాఖ ఇప్పటి వరకు అలాంటి చర్యలు చేపట్టలేదు అని విద్యుత్ శాఖ ఏఈ హమునాయక్ తెలిపారు. చివరికి మున్సిపల్, విద్యుత్ శాఖ సిబ్బంది చర్యలతో 24 గంటల అనంతరం విద్యుత్ సరఫరా పునరుద్ధరించబడగా, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

హమునాయక్, విద్యుత్ ఏఈ, మొయినాబాద్

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gangarapu Vijay. RNI No APTEL/2010/32877.